మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# రోడ్ టెర్రర్..



- 9నెలలు..176మరణాలు
- రాత్రి వేళల్లో ప్రమాదాలు
- ప్రాణాలు తీస్తున్న అతివేగం
- జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు
- జడ్చర్ల పరిధిలో అత్యధికంగా బ్లాక్‌స్పాట్లు






**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంటుండడంతో రహదారులు నెత్తురోడుతున్నాయి. రోడకొందరి నిర్లక్ష్యం మరికొందరి బాధ్యాతారాహిత్యం వల్ల వందలాది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. బాధిత కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిలుస్తున్నాయి.ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే గడిచిన 9నెలల్లోనే 176 మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. ఎస్పీ జానకీ ధరావాత్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ రోడ్డు నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నారు.

**ప్రధాన కారణాలు:** మద్యం తాగి వాహనాలు నడపొద్దని, అతి వేగం ప్రమాదకరమని, మలుపుల్లో, యాక్సిడెంట్ జోన్లలో నిదానంగా వెళ్లాలని, ద్విచక్రవాహనదాలు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని నిత్యం వార్తలు చదివినట్లే పోలీస్ అధికారులు చెబుతున్నా తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఒకరి బాధ్యతారాహిత్యమే మరొకరి ప్రాణాలు హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల్లో 80శాతం కంటే ఎక్కువ తలకు గాయాలవుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

- జాతీయ రహదారిలో స్పీడ్ లిమిట్ సూచించినా అతివేగంగా వాహనాలు నడపడం
- డ్రంకెన్ డ్రైవ్..తాగి వాహనాలు నడపడం
- వాహనాలు ఓవర్ లోడ్ చేయడం
- ఎక్కువ గంటలు నడపడం,డ్రైవర్ అలసట చెందడం
- రహదారి నిబంధనలు పాటించకపోవడం
- డ్రైవింగ్ సమయంలో,రోడ్డు దాటే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం

**జడ్చర్లలో అధిక బ్లాక్‌స్పాట్...**

జడ్చర్ల నియోజకవర్గంలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి.మొత్తం జిల్లాలో 23బ్లాక్ స్పాట్లు ఉండగా కేవలం జడ్చర్ల పరిధిలో 7బ్లాక్‌స్పాట్లు ఉండడం గమనార్హం. ఈక్రమంలో ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం బాలానగర్ 2, రాజాపూర్3,జడ్చర్లలో 7, మిడ్జిల్ ఒకటి ఇలా 13బ్లాక్‌స్పాట్లు కేవలం నియోజకవర్గ పరిధిలో ఉండడం ఆందోళన కలిగిస్తున్నది. జడ్చర్ల నియోజకవర్గం వెంట రెండు జాతీయ రహదారులు వెళ్లడం, సెజ్ ఏర్పాటు కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చి జడ్చర్లలో నివసిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య కూడా ఇబ్బందికరంగా మారింది. జడ్చర్ల స్టేషన్‌లో సరిపడా సిబ్బంది లేనందునా ఇబ్బంది నెలకొన్నది. ట్రాఫిక్ కంట్రోల్ చేయడం, శాంతిభద్రతల పరిరక్షణకు ఆటంకం ఏర్పడుతున్నది. జడ్చర్లకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, స్టేషన్‌లో సిబ్బందిని సరిపడా నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

**జిల్లాలో రోడ్డు మరణాలు..**

| సంవత్సరం | మరణాలు |
|---|---|
| 2022 | 233 |
| 2023 | 243 |
| 2024 (సెప్టెంబర్12వరకు) | 176 |

**నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాం..**



రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. పోలీస్ శాఖ తరఫున డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాద హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. స్పీడు లిమిట్ దాటితే జరిమానా విధిస్తున్నాం. వితౌట హెల్మెట్,మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్,ఇతర రోడ్డు నిబంధనల ఉల్లంఘనపై నిత్యం తనిఖీలు చేపట్టి జరిమానా విధిస్తున్నాం. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ , సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలి. ఇంటి వద్ద మన వాళ్లు మన కోసం వేచి ఉంటారని ఆశించి ప్రయాణం సాగించాలి.

- జానకీ ధరావత్, ఎస్పీ, మహబూబ్‌నగర్

## పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలి

**బిజినేపల్లి,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దిష్ట గడువులో పూర్తిచేసి పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలని ఆర్టీఓ సురేష్ సూచించారు. శనివారం తహసిల్దార్ శ్రీరాములుతో పాటు బూత్ లెవల్ అధికారుల ఇంటింటి సర్వే పనులను బిజినపల్లి గ్రామ పంచాయతీ భవనంలో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలు ఓటరు జాబితా సవరణ పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. కొత్త ఓటర్లను జాబితాలో నమోదు చేయడం, మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ అధికారుల రిజిస్టర్‌ను పరిశీలించి, ఆధార్ కార్డు, ఫొటో సహా వ్యక్తిగత వివరాలు సక్రమంగా నమోదు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. అంతే కాకుండా సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయడం ఎలా జరుగుతుందని తెలుసుకుని ఆ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు వారికి సరైన మార్గదర్శకాలు అందించారు. పోలింగ్ కేంద్రం నుంచి ఓటర్ల ఇళ్లకు దూరం ఎంత ఉందో తెలుసుకుని ఓటర్లు సులభంగా చేరుకునేలా సమీప ఎన్నికల కేంద్రాలను కేటాయించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులను గుర్తించి, వారికి ఓటరు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటా సర్వేలో పాల్గొంటున్నప్పుడు ప్రజలు అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించి ఓటరు జాబితా సవరణలో భాగస్వాములు కావాలని సూచించారు. లట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇతర గ్రామాలకు చెందిన దాదాపు 200ల మంది ఓటర్లను తమ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్టులో చేర్చినట్లు మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య, చంద్రగౌడ్, జహంగీర్లు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు.ఆర్డీఓ వెంట తహసిల్దార్ శ్రీరాములు, ఆర్ఐ బాలరాజ్, అధికారులు భారతి, పంచాయతీ సెక్రెటరీ మహేష్‌నాయక్, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



బూత్ లెవల్ అధికారుల రిజిస్టర్ పరిశీలిస్తున్న ఆర్డీఓ

## లారీని తప్పించబోయి..వోల్వో బస్సు బోల్తా

**బహిర్భూమికి వెళ్లిన వ్యక్తిపైకి దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి**

**అడ్డాకుల,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో తెల్లవారుజామున 27 మంది ప్రయాణీకులతో బెంగుళూరు నుంచి హైద్రాబాద్ వెళుతున్న వోల్వో బస్సు యుూటర్న్ తీసుకుంటున్న లారీని తప్పించబోయి తెల్లవారు జామున 5 గం.లకు బోల్తా పడింది. అదే సమయంలో అడ్డాకుల గ్రామానికి చెందిన కృష్ణయ్య (52) బహిర్భూమికి వచ్చిన వ్యక్తిపై బస్సు బోల్తా పడింది. దీంతో శరీర భాగం పూర్తిగా ఛిద్రమై పోయింది. అలాగే బస్సు డ్రైవర్ వెంకటేష్, కుమార్, శ్యామ్ కుమార్, కిరణ్‌లను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బస్సును పక్కకు తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



బోల్తాపడ్డ బస్సు

## పౌర పఠన మందిరాలు ఏర్పాటు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శివేంద్రప్రతాప్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** గ్రంథాలయ సేవల విస్తరణలో భాగంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో పౌర పఠన మందిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్ర గ్రంథా లయ సుందరీకరణ, పిల్లలు, మహిళా గ్రంథాలయంలో సిసి కెమెరాల ఏర్పాటు,సుందరీకరణ తదితర అంశాలపై చర్చ జరిగింది. పిల్లలు, మహిళా గ్రంథాలయంతో పాటు జిల్లా కేంద్ర గ్రంథా లయంలో కొత్తగా ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మాణించారు. గ్రంథాలయ సేవల విస్తరణలో భాగంగా మారుమూల ప్రాంతాలలో పౌర పఠన మందిరాలను ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, జిల్లా సమాచార శాఖ ఇంఛార్జి సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, వయోజన విద్యా డిప్యూటి డైరెక్టర్ హరిశంకర్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## వాయిదా పడ్డ టెండర్లు పూర్తి

**రెండు టెండర్ల ద్వారా రూ.70.26 లక్షల ఆదాయం**

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరు గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కార్తీకమాసంలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 5న టెండర్లు నిర్వహించగా తల వెంట్రుకల సేకరణ, లడ్డు ప్రసాదం, పులిహోర టెండర్లు వాయిదా పడ్డాయి. శనివారం వాయిదా పడ్డ టెండర్లను నిర్వహించగా లడ్డు, ప్రసాదం పులిహోర రూ. 45 లక్షల 11 వేలు, తలనీలాల సేకరణ ద్వారా రూ. 25 లక్షల 15 వేలు హెచ్చు పాటతో టెండర్లను దక్కించుకున్నారు.ఈ రెండు టెండర్ల ద్వారా రూ. 70లక్షల26 వేల ఆదాయం రావడం జరిగిందని దేవస్థాన ఈఓ తెలిపారు.గత సంవత్సరం ఈ రెండు టెండర్ల ద్వారా రూ.68 లక్షల6 వేలు ఆదాయం రాగా గత సంవత్సరాని కన్నా రూ.2 లక్షల 20వేలు ఆదాయం అధికంగా వచ్చిందని ఆయన తెలిపారు.ఈనెల 5న నిర్వహించిన టెండర్ల ద్వారా రూ.కోటి11లక్షల ఆదాయం వచ్చింది. శనివారంనిర్వహించిన టెండర్లతో కలిపితే కోటి 81లక్షల 26వేల ఆదాయం రావడం జరిగిం దన్నారు. ఈనెల 5న నిర్వహించిన టెండర్లలో పూజాసామాగ్రి విక్రయ టెండర్‌ను 20 లక్షల 40 వేలకు దక్కించుకున్న వ్యాపారస్తుడు దేవస్థాన నిబంధనల మేరకు డబ్బులు చెల్లించలేదని ఈ టెండర్‌ను రద్దుచేసి మరల టెండర్‌ను నిర్వహిస్తామని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ముక్కెర రాజవంశీయులు రాజారాంభూపాల్, మాజీ దేవస్థాన ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భక్తులుగోవర్ధన్‌రెడ్డి, భాస్కరాచారి,ఎస్సై ఆర్.శేఖర్,దేవస్థానసిబ్బంది, టెండరుదారులు పాల్గొన్నారు.



టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆయిల్ ఫామ్ సాగు రైతులకు మార్గదర్శకాలు ఇవ్వాలి

**జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**

**గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయిల్ ఫామ్ సాగు పై ఉద్యానవాస, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశంలో ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి నిర్ణయించగా, ప్రస్తుతం 6,500 ఎకరాలలో సాగు చేయుటకు గుర్తించడం జరిగిందని, మరో 4,000 ఎకరాలలో సాగు చేసేందుకు ఆ రైతులను ప్రోత్సహించాలని, తద్వారా గద్వాల జిల్లాలో ఆయిల్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. దీని ద్వారా స్థానిక రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని, ఆయిల్ పామ్ సాగుకు రైతులకు గుర్తించి వారికి అవగాహన కల్పించి, తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అన్నారు. పంట సాగు ప్రక్రియ, సబ్సిడీలతో సహ అన్ని వివరాలను రైతులకు వివరించాలని అధికారులకు ఆదేశించారు. అయిల్ ఫామ్ సాగు ప్రారంభ దశలో ఉన్నప్పుడు అంతర పంటల ద్వారా కూడా ఆదయం పొందవచ్చని, రైతులు ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చుని,ఈ విషయంపై మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులను ప్రోత్సహించడానికి, ఇప్పటికే విజయవంతంగా ఆయల్ పామ్ సాగు చేసిన రైతులను రోల్ మోడల్‌గా చూపించాలని, తద్వారా ఇతర రైతులు కూడా సాగుకు ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు ద్వారా పొందే ఆదాయం, లాభ, నష్టాల గురించి స్పష్టంగా వివరించాలని అన్నారు. బ్యాంకర్లు రైతులకు అవసరమైన రుణాలు, సబ్సిడీలు అందజేయాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ కూడా భాగస్వామిగా పనిచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని సూచించారు. అయిల్ పామ్ సాగులో ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ఏడాదికి రూ.2,100 (మొత్తం రూ.8,40000) పంట యాజమాన్యానికి, అంతర పంటల కోసం, అలాగే రూ.11,001 మొక్కల కొనుగోలుకు, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులకు రూ.41,325 అందిస్తోందాని అన్నారు. డ్రిప్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 రాయితీ, బి.సి వెనుకబడిన తరగతులకు 90 రాయితీ, ఓ.సి రైతులకు 80 రాయితీ అందిచబడుతుందాని, ఎస్సీ, ఎస్టీ రైతులు 10 వాటా, బి.సి రైతులు 10 ఓ.సి రైతులు 20 వాటా చెల్లించి 12 జిఎస్‌టి కూడా చెల్లించాల్సి ఉంటుందాని తెలిపారు. తద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. పంట సాగులో అన్ని విధాలుగా రైతులకు సహకారం అందించాలని ఈ ప్రణాళికకు సంబంధించి వారానికి ఒకసారి నివేదిక ఇవ్వాలని రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించేలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, వ్యవసాయఅధికారి సక్రియా నాయక్,ఎల్.డి.యం అయ్యప్పరెడ్డి, ఉద్యానవాస,వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మండలస్థాయి అధికారులు టి.ఎస్‌ఆయిల్ ఫెడ్‌అధికారులు, ఎ.పీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుపై అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్

## చిన్నపిల్లల్లోనే దేవుని చూస్తా

- వచ్చే ఏడాది షూస్‌తో పాటు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్ ఇస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మిడ్జిల్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** తాను చిన్న పిల్లల్లోని దేవుని చూస్తానని వారికోసం ఏదైనా చేస్తానని ఎంతో సమయం కేటాయిస్తారని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లకు చెందిన విద్యార్థులకు బోట్లను ఇస్తానని వచ్చే ఏడాది బూట్లతో పాటు స్కూల్ బ్యాగులు వాటర్ బాటిల్ కూడా ఇస్తానని ప్రకటించారు. మిడ్జిల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు శనివారం బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ దిగువ మధ్య తరగతికి తల్లిదండ్రులు కూడా అప్పులు చేసి తమ ఆస్తులు అమ్ముకొని తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తారని చెప్పారు. అయితే ఆర్థిక స్థోమత లేని నిరుపేద తల్లిదండ్రులే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారని అభిప్రాయపడ్డారు. తాను నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన సమయంలో ప్రభుత్వ ఆస్తులకు స్కూళ్లకు చెందిన విద్యార్థుల కాళ్లకు చెప్పులు కూడా లేకుండా మండుటెండలో నడవడం చూశానని ఆ సమయంలోనే వారందరికీ షూలు ఇస్తానని హామీ ఇచ్చానని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి ప్రస్తుతం జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన సుమారు రూ. 27 వేల మంది విద్యార్థులకు బ్రాండెడ్ షూలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా తన సొంత నిధులతోనే విద్యార్థులకు షూలను అందిస్తున్నట్లు అనిరుధ్‌రెడ్డి గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి షూలతో పాటుగా స్కూల్ బ్యాగులు వాటర్ బాటిల్ అని కూడా ప్రతి విద్యార్థికి అందజేస్తామని ప్రకటించారు. తన నియోజకవర్గంలోని పిల్లలకు మంచి చదువులు అందించేలా కృషి చేస్తానని ఆమె ఇచ్చారు. తన నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన భవనాలు, త్రాగునీరు, మధ్య తరగతి గదులు ప్రహరీ గోడలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పనల కోసం ప్రతిపాదనలు ఇవ్వాల్సిందే అధికారులను కోరానని -మిగతా4లో..



విద్యార్థులకు షూలు అందజేస్తున్న ఎమ్మెల్యే

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 28వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలో కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒకప్రకటనను విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ తారీఖు వరకు నారాయణపేట,కోస్గి కోర్టులలో నేషనల్‌లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులకుఅందుబాటులో ఉంటారని తెలిపారు.దీని కోసం ఫిర్యాదుదారుడు, నేరస్తులు అందరు తమ యొక్క ఆధార్‌కార్డు తీసుకుని సంబంధిత కోర్టు/ ప్రదేశంలో హాజరు కావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జీ ఏ.శ్రీదేవి



విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జీ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జీ ఏ.శ్రీదేవి తెలిపారు. గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ విజ్ఞాన సదస్సు ఛైర్మన్ న్యాయమూర్తి ఏ.శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం బాలల హక్కు చట్టం, ర్యాగింగ్ వంటి చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశానుసారం విద్యా సంస్థల్లో తరుచుగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు అభివృద్ధి పథంలో పయనించాలంటే లక్ష్యం నిర్ధేశించుకోవాలని జీవితంలో విజయం సాధించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జీ ఏ.శ్రీదేవి మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వీ.వెంకటరమణ, న్యాయవాదులు ఏ.రాంగోపాల్, నాగరాజు,బి.మల్లేష్, శ్రీను,జంగయ్య,కోర్టు సిబ్బంది సూపరింటెండెంట్ ఆనంద్, శివకుమార్, కేశవ్, శరత్‌గౌడ్, మండల లిట్రసి క్యాంప్ సిబ్బంది జగన్, మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.



# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

◆డివైఎస్ఎస్ఓ డాక్టర్ బి.ఎస్ ఆనంద్



కోకో టీంలో ఐజ మండల మొదటి విజేట్టు



కోకో టీం ఇటిక్యాల రెండవ విజేత జట్టు

**ఇటిక్యాల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు శనివారం 68 వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి టోర్నమెంట్ అండర్ 14, 17 కో-కో పోటీలకు గాను బి.ఎస్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారులకు కోదవ లేదన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువ పెంచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. విద్యార్థులు ఎంచుకున్న క్రీడల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పచ్చ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు ఇట్టి పోటీలలో జోగులాంబ గద్వాల జిల్లాలోని.12 మండలాల విద్యార్థులు 280 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. అందులో అండర్ 14 పోటీలో కో-కో టీం ఐజ మండలం మొదటి బహుమతి సాధించగా ఇటిక్యాల మండలం ద్వితీయ బహుమతి సాధించింది. అండర్ 17 పోటీల్లో కోకో టీం ఐజ మండలం మొదటి బహుమతి సాధించగా ఇటిక్యాల మండలం ద్వితీయ బహుమతి సాధించింది అని తెలియజేశారు. విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓడిన విద్యార్థులకు ఓటమి తుదిమెట్టుగా ఆస్వాదించాలని తెలియజేశారు. ఇట్టి కార్యరకమానికి ఆతితిథ్యం ఇచ్చిన ఎర్రవల్లి శ్రీసరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి ,డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎర్రవల్లి మండల ఎంఈఓ ఆర్. అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం పట్ల క్రీడలపట్ల మక్కువ సాధించి ఉన్నతమైన శిఖరాలను ఆదుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఆయా మండలాల పీఈటీలు , పీడీలు పాల్గొన్నారు.

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



**ఇటిక్యాల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో పురంధర్ కుమార్ అర్చకులు స్వాగతం పలికారు ఆలయంలో అర్చనలు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో దొంగల హల్ చల్



పాఠశాలలోని తరగతి గదిలో వస్తువులు చిందరవందరా చేసిన దృశ్యం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి దొంగల హల్చల్ చేశారు. పాఠశాలు గేటుకు తాళాలు వేసి ఉన్నప్పటికీ తాళాలు పగలగొట్టి పాఠశాలలోని ఇంగ్లీష్ ల్యాబ్ లోకి ప్రవేశించి విలువైన సామగ్రిని దంచం చేశారు.పూర్వ విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాలకు వితరణ చేసినటు వంటి ఎంతో విలువైన కంప్యూటర్ సిస్టంను ల్యాబ్ పరికరాలను పూర్తిగా ధ్వంసం చేసి మరో కంప్యూ టర్ను ఎత్తుకు వెళ్లారు గతంలో కూడా పాఠశాలలో దొంగలు పడి పలు విలువైన వస్తువులు ఎత్తికెళ్లిన ప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడంతో దొంగలను బాలుర ఉన్నత పాఠశాల కేంద్ర బిందువుగా మారింది ప్రతిరోజు రాత్రిపూట పోలీసులు గట్టి తిరుగుతున్నప్పటికీ బాలుర ఉన్నత పాఠశాల లో దొంగలు పడి విలువైన సమాధిని ఎత్తుకుపోవడంతో పట్ల పట్టణానికి చెందిన పలువురు విమర్శల వర్షం కుప్పిస్తున్నారు శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లిని ఉపాధ్యాయులకు తాళాలు పగలగొట్టి తలుపులు తెరుచుకుని ఉండడంతో ఒకసారిగా చేయలయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విత్‌వర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆత్మకూర్ ఎస్సై వి నరేందర్ విలేకరులకు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బడి పిల్లలు పాఠశాలలో చేరేలా ప్రత్యేక కార్యాచరణ

**జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి గట్టు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక**



బడిబయట పిల్లలను పాఠశాలలో చేర్పించిన అధికారులు

**గద్వాల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** శనివారము, జిల్లా కలెక్టర్ ఆదేశాల నుసారం గట్టు, కేటీ దొడ్డి మండలాలలో ఎక్కువ మంది విద్యార్థులు కాటన్ సీడ్ పనులను వెళ్తున్నారని అటెండన్స్ శాతం పడిపోతున్నందున ప్రత్యేకంగా డ్రాప్అవుట్ స్టూడెంట్స్ చైల్డ్ లేబర్ టీమ్‌లు ఏర్పాటు చేసి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి గట్టు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో డ్రాప్ ఔట్ పిల్లలను బడికి పంపాలని జడ్పి హెచ్ ఎస్, ఆలూర్ పత్తి పొలాల్లో మండల అధికారులు పర్యటించి తల్లి దండ్రు లకు పిల్లలను బడికి పంపాలని మోటివేషన్ చేసారు. అదే విధంగా జడ్పి హెచ్ ఎస్ అలూర్‌లో పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తహసీల్దార్ ఎంపీడీఓ, ఎంఈఓ పాల్గొని, పిల్లల భవిష్యత్తు కై కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించి, ఇటు తల్లిదండ్రులకు, విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు,తదనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఇట్టి కార్యక్ర మంలో తహసీల్దార్ సరిత రాణి, ఎంపీడీఓ చెన్నయ్య,ఎంఈఓ నరసింహ, జిహెచ్ ఎం నాగరాజు, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్ డిడబ్లుఓ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.కేటీ దొడ్డి మండలంలో జడ్పి హెచ్ఎస్ కొండాపూర్ లో 21 మంది డ్రాప్ ఔట్ స్టూడెంట్ ను గుర్తించి మోటివేషన్ చేసి, క్లాస్ లకు వచ్చే విధంగా చేసినట్లు ఎంఈఓ జి. సురేష్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినటర్ హంపయ్య, ఎంఎన్ఓ, వెంకటేష్టేశ్వర్ రావు, ఎంపీహెస్ మురళీధర్, ఉపాధ్యాయులు, ఎంవీ ఫౌండేషన్ వారు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి ఏటీఎం చోరీ

◆దోచుకెళ్లిన 15 గంటలకు వెలుగులోకి ◆సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పి రామదాసు



ఏటీఎంను పరిశీలిస్తున్న జిల్లా ఏఎస్పి రామదాసు , డిఎస్పి వెంకటేశ్వర్లు, కొత్తకోట సిఐ రాంబాబు

**పెబ్బేరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలోని ఏటీఎం చోరీకి యత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికుల వివరాల మేరకు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఎదురుగా ఉన్న ఎస్బీఐ ఏటీఎం లో చోరీకి యత్నించినట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బ్యాంకు వారి సమాచారం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో దొంగతనం జరిగిందని ఆ ఏటీఎం నుంచి సిగ్నల్ సమాచారం అందడం లేదని తెలిపారు. అప్పటికి బ్యాంకు వారిని నిర్లక్ష్యం వల్ల శుక్రవారం రాత్రికి ఇంటికి యజమాని పోలీసులకు సమాచారం అందించారు. పెబ్బేరు పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా ఏటీఎం గ్యాస్ కట్టర్ తో కటింగ్ చేసి ఏటీఎంలో 23,19,700 ఉన్నట్లు దాంట్లో 5,27,200 కస్టమర్లు విత్డ్రా చేశారని మిగతా బ్యాలెన్స్ 17,92,500 దొంగలు దోచుకెళ్లినట్టు సీఎంఎస్ అధికారులు బ్యాంకు ఉన్నతాధికారులు తెలియజేశారు. ఈ ఎంక్వయిరీ కి జిల్లా ఏఎస్పీ రామదాసు తేజవత్,డిఎస్పీ వెంకటేశ్వర్లు,కొత్తకోట సీఐ రాంబాబు,పెబ్బేరు ఎస్సై ,సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు,క్లూస్ టీం ఇన్వెస్టిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి ఎంక్వయిరీ చేస్తున్నట్టు సిసి ఫుటేజ్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు పోలీసు వారు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి కొనసాగిస్తాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ శ్రీహరి సహకారంతో ఆత్మకూరు మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిల్లో అభివృద్ధి కొనసాగించేందుకు తాము శక్తివంతం లేకుండా కృషి చేస్తామని మొత్తం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ తదితరులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన రహదారులు పూర్తిస్థాయిల్లో పనులు పూర్తి చేసి వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కలగజేసేందుకు త్వరగా తిను పూర్తి చేయించేందుకు ప్రయత్నిస్తామని వారు విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్నటువంటి డిస్ట్రిబ్యూటరీ ఆరు కాలువ ద్వారా మండలంలోని తోంపల్లి వీర రాఘవపురం రేచింతల వంటి గ్రామాలకు పూర్తిస్థాయిల్లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అంతేకాకుండా గత పది సంవత్సరాలలో మొత్తం నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు మంజూరు కాకపోవడంతో చేత అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణాలు కొనసాగించేందుకు ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లుగా వారు పేర్కొన్నారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని ఆయా కాలనీలలో సిసి రోడ్లను తక్షణమే మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని వారు తెలిపారు. మండలంలో ఎలాంటి బిహజాలకు పోకుండా అభివృద్ధి కొనసాగించేందుకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు కూడా తమకు పూర్తిస్థాయిల్లో సహాయ సహకారాలు అందించాలని వారువిజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా సోమవారంరోజుమక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. నేపథ్యంలో షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడంతో పాటుగా 500 కు సిలిండర్ పంపిణీ చేసే కార్డులను అందజేయనున్నట్లుగా వారు తెలిపారు.

# ఎస్‌వీఎస్‌లో మెడికల్ ఎగ్జిబిషన్

◆ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవగాహన పొందిన విద్యార్థులు ◆ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్





మానవ అవయవాలను పరిశీలిస్తున్న ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు21 ప్రభాతవార్త:** మహబూబనగర్ ఏనుగొండ వద్ద ఎస్‌వీఎస్ వైద్యశాలలో శనివారం మెడికల్ ఎక్స్‌బ్యూషన్ ఏర్పాటు చేశారు. మానవ అవయవాలకు సంబంధించి ప్రతి ఒక్క శరీర భాగాన్ని వివిధ రకాల ఆకారాలు, బొమ్మలు, అస్తిపంజరం, అవయవాలను ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు. ఎగ్జిబిషన్‌ను సందర్శించేందుకు పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వచ్చారు.క్షేత్రస్థాయిలో మానవ శరీరానికి సంబంధించి అన్ని అవయవాలను చూడడం కొత్త అనుభూతిని ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్,వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్‌తో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడారు. మానవ అవయవాలపై వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఎస్‌వీఎస్ యాజమాన్యం నిర్వాహకులతో తదితర అంశాలపై చర్చించారు. వైద్య కళాశాల యాజమాన్యం రాంరెడ్డిఎస్‌వీఎస్ కళాశాల వైద్య బృందం,మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**కౌకుంట్ల మండల స్థాయి అండర్ 14,17 గేమ్స్ నిర్వహణ**



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**దేవరకద్ర, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యం గల యువతను బాల బాలికలను వెలికి తీయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కౌకుంట్ల మండల కేంద్రంలో అండర్ 14, 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ గేమ్స్‌కి ముఖ్య అతిథిగా కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత పాల్గొని, పోటీలను ప్రారంభించారు. మండల స్థాయి గేమ్స్‌లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంజులత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయురాలు జయంతి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో దృష్టి సాధించి మండలస్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర స్థాయికి వెళ్లి, పాఠశాలకు, తల్లిదండ్రులకు ఈ కౌకుంట్ల మండలానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, జయంతి, అప్పంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు భానుప్రియ, పేరూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమణి, పోలైట్ మాడల్ స్కూల్ సిబ్బంది, గుడ్ ఫెషర్డ్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వరస్వామికి పూజలు



శనీశ్వర స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

**బిజినేపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** నంది వడ్డెమాన్ గ్రామంలో వెలసిన శ్రీసార్థాసప్త జేష్టామాత సమేత శనేశ్వరస్వామికి శనివారం ప్రత్యేకంగా తిల తైలాభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ శనివారం నాడు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. బ్రహ్మసూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వుల నూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లేడు ఆకులతో ఈ రోజు స్వామివారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈ రోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాల్‌రావు, ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి



విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎస్సై బి. నరేష్

**తెల్కపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ప్రతి వ్యక్తి దృఢ సంకల్ప బలంతో ముందుకు సాగాలని ఎప్పుడు పాజిటివ్ ఆలోచనలు చేయాలనిస్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యా సంస్థలు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన సమావేశం విద్యా సంస్థ కరస్పాండెంట్ వి. రాజమహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతిపౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని నిరుత్సాహపడకుండా అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు ఒత్తిడికి గురి కాకుండా సానుకూల దృక్పదంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థ గురువులు పెద్దలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఎదగాలని చెడుఅలవాట్లు, సాహసాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాసంస్థ కరస్పాండెంట్ బి. రాజమహేందర్‌రెడ్డి,డైరెక్టర్లు మురళీధర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్‌ఎం.ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలను పాఠశాలలకు తప్పనిసరిగా పంపాలి

**లింగాల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపినట్లయితే చదువులో రాణిస్తారని తెలిపారు. ఆరోగ్య విషయంలో పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హాస్టల్లో వార్డెన్ పిల్లలు చదువుపై శ్రద్ధ చూపే విధంగా పర్యవేక్షించాలని వార్డెన్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్

# ప్రపంచ శాంతి దినోత్సవ ర్యాలీ



**మక్తల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పట్టణంలో శనివారం ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ దేశాలన్నీ శాంతిస్థాపన కోసం తమవంతు కృషి చేసేందుకు గాను పాటుపడాలని విశ్రాంత పీఈటీ బి.గోపాలం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాల నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, శాంతి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీఈటీలు బి.దామోదర్, సి. అమ్రేష్, పాఠశాల కరస్పాండెంట్ కె.జగదీష్‌కుమార్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ, జగదీష్, నజ్మఉన్నిసా, ఇందిర, రాజేశ్వరి, సల్మా, ఈశ్వరి, సమీనా, సతీష్ పాల్గొన్నారు.

# పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి

**పెబ్బేరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని వున్న కార్యకర్తకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సముచిత స్థానం కల్పించి పెబ్బేరు మండల కేంద్రనికి చెందిన ప్రయో దిని పాండేశ్వర్ రెడ్డిని, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, వైస్ చైర్మన్ గా ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఎన్నిక చేసారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి తమను ఏనాడూ గుర్తించలేదని, తాము పార్టీకి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని తమపై నమ్మకం ఉంచి ఈ పదవ ఇచ్చినందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు, అలాగేతమకు ఇచ్చిన ఈ పదవికి గౌరవం తీసుకువచ్చే విధంగా కృషిచేస్తామని తెలియజేశారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**తెల్కపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోడ రాములు ('47) శనివారం తన వ్యవసాయ పొలంలో కొట్టంలో పశువులను కట్టేస్తుండగా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య సంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతునికిభార్యతో పాటుఇద్దరు పిల్లలుఉన్నట్లు వారు తెలిపారు. బోడ రాములు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యాశాఖ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

**బిజినపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేసేందుకు కలెక్టర్లకు విద్యా శాఖ ఇచ్చిన అనుమతులను, ఉత్తర్వులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ అధ్యక్షుడు దెంది రాజారెడ్డి శనివారంఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందని, నిర్ణీత సమయంలో నిర్దేశించిన విద్యా ప్రమాణాలను సామర్థ్యాలను విద్యార్థులలో కల్పించడం అత్యంత కఠినంగా మారిందని తెలిపారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు మాత్రమే సరైన విధంగాబోధనాభ్యసన జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇలాంటి చర్యల వల్ల ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పని భారం పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఇలాంటి చర్యలు తీవ్ర విఘాతం కలిగిస్తాయని అందుకే వీటిని వ్యతిరేకిస్తున్నామని వివరించారు. గడిచిన 10 సంవత్సరాలలో విద్యా వ్యవస్థ తీవ్రంగా సమస్యలను ఎదుర్కొంటుందని నూతన ప్రభుత్వంలో ఈ సమస్యలకు కొంతైనా ఉపశమనం జరుగుతుందని భావించామని కానీ తిరిగి ఈ సర్దుబాటు వల్ల సమస్య తీవ్రరూపందాలుస్తుందని తెలిపారు.జిఓ 317 సమస్యలనుఇంకాఎంతకాలం అపరిష్కృతంగాఉంచుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఉపాధ్యాయులకుకావలసిన డిఎ బకాయిలు, మెడికల్ బిల్లులు,పదవి విరమణచేసిన వారికి సైతం బకాయిపడ్డ డబ్బులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పిఆర్‌సిని త్వరలో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు21 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయిన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, ప్రతిరోజు గేమ్స్ ఆడాలని తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థుల బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కుపాల్పడితే పేట షీటీంసెల్ నంబర్ 8712670398కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పరిశీలన

**బిజినపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కారుకొండ, లింగసానిపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలలో శనివారం చిన్నారులకు జిల్లా వైద్యారోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా టీకాల అధికారి డా.కె.రవికుమార్ నాయక్ పరిశీలించారు. ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్న టీకాల నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు ప్రాణాంత వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వాటి వివరాలు వచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు తప్పనిసరిగా తెలియపరిచి వాటి ఫలితాన్ని వారికి తెలియజేయాలన్నారు. తదుపరి వేసే టీకా తేదీని సూచించాలని తెలిపారు. మిడ్ లేవాల్ హెల్త్ ప్రొవైడర్‌డా.నారాయణ, ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదంరాజేశ్వర్, వ్యాక్సిన్ ఇంఛార్జి డి.కుమార్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు విజయ,పద్మ,యాదమ్మ,హైమావతి,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**మక్తల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుదామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని కర్ని, ఖానాపూర్ గ్రామాల్లో శనివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని మెజార్టీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థులు ఘనవిజయం సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ కలిగిన సైనికుడి వలె కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కల్లూరి నాగప్ప, చిట్యాల రాములు, చిన్నరంగప్ప, చాపల నరసింహులు, నందు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పిడిఎస్‌యు 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌విఎస్ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్ గార్డెన్‌లో ఈనెల 27న నిర్వహించే పిడిఎస్‌యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌విఎస్ జూనియర్ కళాశాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించి 50 ఏళ్ల స్వర్ణోత్సవ వాల్‌పోస్టర్ విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్, వెంకటేష్, నాయకులు మహేష్, రమేష్, నరేష్, ఆనంద్, శివరంజని, ఆశమ్మ, ఆనంద, రాకేష్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్థూపం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన సేవలను ఘనసీయమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహదారులు బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్ సైదులుగౌడ్, నాయకులు మధు, విజయ్‌గౌడ్, సదానందంగౌడ్, గంగాధర్‌చారి, శ్రీనివాస్, బాలరాజు, రమేష్‌బాబు, కృష్ణగౌడ్, రాంభూపాల్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, ప్రమోద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇప్పించి ఆదుకోండి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న లబ్ధిదారుల సంఘం నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** అదె ఇండ్లలో ఉండి అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇప్పించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల పోరాట సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పోరాట సంఘం లబ్ధిదారులు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు విద్యుత్, వాటర్ పనులు పూర్తి చేసి దసరా వరకు లబ్ధిదారులకు ఇండ్లు అందించే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించేలా చూస్తామని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత వరకు పనులు పూర్తి చేయించి దసరా వరకు ఇండ్లు అప్పగిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కార్యదర్శి కృష్ణవేణి, ఉపాధ్యక్షులు నరసింహ, పద్మ, సహాయ కార్యదర్శి వెంకటాచారి, సాయిబాబా, కోశాధికారి శ్రీనివాసులు, బాలకృష్ణ, కమిటీ సభ్యులు మంజుల, భాగ్యమ్మ, అరుణ్, సఫియా, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## టీఎన్జీవో నూతన అధ్యక్షునికి ఘన సన్మానం



టీఎన్జీవో నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఉద్యోగుల సమస్యలపై సమిష్టిగా పోరాడాలని శివాజీ సంఘం అధ్యక్షులు పురం శేఖర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తిలో టీఎన్జీవో తాలకా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సురేష్‌గౌడ్ శివాజీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యోగస్తులను ఉద్దేశించి పురం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఎలాంటి సమస్యలు వచ్చిన కలిసికట్టుగా అందరు ఉండి పరిష్కారం కోసం సమిష్టిగా ఉద్యమించాలని ఉద్యోగస్తులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో టీఎన్జీవోలు కీలకంగా వ్యవహరించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం నూతన కమిటీని శివాజీ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నర్సిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, నరేడ్ల శేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్,సురేందర్, నరేష్‌చారి, నరేష్, శ్రీధర్, బాబి, మల్లేష్‌యాదవ్, శ్రీను, రాము, రవి, మహేష్ తదితరులు ఉన్నారు.

## వెల్దండ గురుకుల పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ ఇన్ అకాడమిక్‌పై శిక్షణ




రోబోటిక్స్ ఇన్ అకాడమిక్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు

**వెల్దండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** విద్యారంగంలో సృజనాత్మక సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే నేపథ్యంలో సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్‌పై వెల్దండ గురుకుల పాఠశాలలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజు, జిల్లా విజ్ఞాన అధికారి రాజశేఖర్‌లు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను ఎంతో ఉత్సాహంగా నేర్చుకున్నారు. శిక్షణ పొందిన విద్యార్థులందరికి సర్టిఫికెట్స్ మరియు రోబోటిక్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం, సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్, రోబోటిక్స్ ఇన్ అకాడమిక్ శిక్షకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన పిజి సెకండ్ సెమ్ పరీక్షలు

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 8 పరీక్షా కేంద్రాలలో నేటితో పిజి 2 సెమ్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంఎ తెలుగు, ఆంగ్లం, రాజనీతిశాస్త్రం, సోషల్ వర్క్, ఎంబిఎ, ఎంసిఎ, ఎంఎస్సీ రసాయన శాస్త్రం, భౌతికశాస్త్రం, సూక్ష్మ జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం మొదలగు సబ్జెక్టులలో పరీక్షలు జరిగాయని పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్స్‌ను అభినందించారు. చీఫ్ సూపరింటెండెంట్ డా. చంద్రకిరణ్, పరిశీలకులు డా. అంకం భాస్కర్‌లు కంట్రోలర్‌తో ఉన్నారు.



# భక్తుల డిమాండ్‌ను నెరవేరుస్తాం

- శ్రీకురుమూర్తి దేవస్థాన ఈఓ మధుమేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న శ్రీకురుమూర్తి దేవస్థాన ఈఓ మధుమేశ్వర్‌రెడ్డి

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** శ్రీ కురుమూర్తిస్వామి జాతర మైదానంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా 100 స్నానపు గదులు, మూత్రశాలలు శాశ్వత నిర్మాణం చేపట్టాలని భక్తుల వినతిని దేవాదాయ ధర్మాదాయ రిజీనల్ కమిషనర్ ఎ. కృష్ణారావుకు ఫోన్‌ద్వారా ఆయన దృష్టికి తీసుకొచ్చామని దానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపించామని దేవస్థాన ఈఓ మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం శ్రీ కురుమూర్తి దేవస్థాన అన్నదా సత్రంలో విలేఖరులతో మాట్లాడుతూ 100 స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని భక్తుల డిమాండ్ రావడం జరిగింది. దానికనుగుణంగా ప్రస్తుతం 20 మరుగుదొడ్ల నిర్మాణానికి గాను ప్రతిపాదనలు పంపామని దశల వారిగా 100 స్నానపు గదులు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామని ఆయన తెలిపారు. జాతర మైదానంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడ కూడా మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. మూడు ఎస్‌బిఎం ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఏర్పాటుకై జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ప్రభుత్వం తరపున 100 స్నానపు గదులు మరుగుదొడ్ల నిర్మాణాల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సాధ్యమైనంత తొందరలో స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తామని ఆలయ ఈఓ తెలిపారు.

## శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

### వార్డు విజిటింగ్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి



చెత్తను తొలగింపజేస్తున్న కౌన్సిలర్లు

**జడ్చర్ల,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** పారిశుద్ధ్య పనులపై తక్షణం చర్యలు తీసుకుంటున్నట్లు 24వ వవార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. వార్డు విజిటింగ్‌లో భాగంగా గత మూడు రోజుల నుంచి జడ్చర్ల మున్సిపాలిటీ పరిదిలోని 24వ వార్డులో మున్సిపల్ సిబ్బంది, అధికారులతో కలిసి ఆయన పర్యటిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు కంచె ఏర్పాటు చేయడం, ఇండ్ల మధ్య పిచ్చి మొక్కల తొలగింపు, ప్రధాన రహదారుల్లో గుంతల పూడ్చివేత తాత్కాలిక మరమ్మతు, క్లబ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు లాంటి కార్యక్రమాలు చేపట్టారు. వార్డులో ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య ఉంటే తక్షణమే మున్సిపల్ అధికారులకు గాని, తనను గాని సంప్రదించాలని సూచించారు. ప్రజలు తమ చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట 23వ వవార్డు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్,జూనియర్ అసిస్టెంట్, వార్డు శానిటేషన్ ఇంఛార్జి రాము, జవాన్ శ్రీను మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టొద్దు

### 23వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్

**జడ్చర్ల,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** బఫర్ జోన్‌లో ఎవరు నిర్మాణాలు చేపట్టవద్దని 23వ వవార్డు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ సూచించారు. శనివారం ఆయన వార్డు పర్యటనలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో పర్యటించారు. మున్సిపల్ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బఫర్ జోన్ కట్టడాలు చేయొద్దని ఇబ్బంది పడొద్దన్నారు. ఊరు చెరువు పరిరక్షణ కమిటి తరపున తాను ప్రజలందరికి విన్నవిస్తున్నానని తెలిపారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి ఊరు వచ్చారు. సంబంధించి బఫర్‌జోన్ పరిధి నిర్ధారిస్తామన్నారు. బఫర్ జోన్‌లో ఎపిఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో ఇబ్బందుల పాలు కావస్తుందని హెచ్చరించారు. పర్మిషన్లు ఇప్పిస్తామని ఏం కాదు ఇల్లు కట్టుకోండని చెప్పే దళారులను ఆశ్రయించొద్దని మున్సిపల్ అధికారుల సూచన మేరకు నడుచుకోవాలని సూచించారు.

## నీరు, భూమి యాజమాన్యంపై ముగిసిన శిక్షణ



శిక్షణలో ధృవపత్రాలు అందుకున్న వ్యవసాయ విస్తరణ అధికారులు

**బిజినవల్లి,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** నీరు, భూమి యాజమాన్యంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. నేషనల్ వాటర్ మిషన్ జలశక్తి మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులకు నీరు,భూమి యాజమాన్యంపై పలు అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. పాలెం రైతు వేదికలో నిర్వహించిన శిక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులకు నీటి సంరక్షణ రైతుల పొలాల్లో నీటి యాజమాన్యం సేంద్రీయ ప్రకృతి వ్యవసాయం సూక్ష్మ నీటి పారుదలపై శాస్త్రవేత్తలు శిక్షణ ఇచ్చారు. కె సునిత ఎడిఎ వాలంటరీ నీటి వినియోగ సామర్థ్యం పెంచడానికి నీటి కొలతలపై వారికి అవగాహన కల్పించారు. ఎస్. అన్నపూర్ణ వ్యవసాయ అధికారి వాలంటరీ వ్యవసాయ విస్తరణ అధికారులకు ముఖ్యంగా ప్రకృతి వైద్య వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ఈ పద్ధతులలో నేల నీటి సంరక్షణపై అదే విధంగా వరిలో ఆరుతడి పద్ధతి, నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు సర్టిఫికెట్స్ అందించారు. చంద్రశేఖర్ జిల్లా వ్యవసాయ అధికారులు, కనకరాజు, ఎడిఎ పూర్ణచంద్రారెడ్డి, ఎడిఎ జిల్లా వ్యవసాయ అధికారులు, వాసు, సహాయ వ్యవసాయ సంచాలకులు,నాగర్‌కర్నూల్, మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై బికేస్ నిరంతర పోరాటం

### భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ



మాట్లాడుతున్న బికెఎస్ నాయకులు

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రైతాంగ సమస్యలపై బికెఎస్ నిరంతర పోరాటం చేస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బికెఎస్ కార్యాలయంలో వివిధ మండలాల బికెఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్కూర్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన కాపరివి 153 గొర్రెలు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగిందన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు మైపాల్‌రెడ్డితోపాటు తదితరులు ఇంటికి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. ఇన్సూరెన్స్ ఉంటే సంఘం తరపున పోరాటం చేసి రైతు కుటుంబానికి న్యాయం కోసం పోరాటం చేస్తామన్నారు. ఛలో కామారెడ్డి రాష్ట్ర మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం రైతులకు యూరియాను రూ. 300లకు అందజేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అందజేయాలన్నారు. కార్యక్రమంలో బికెస్ నాయకులు బాలప్ప, వెంకటప్ప, ప్రవీణ్‌కుమార్, ఆంజనేయులు, బసప్ప, రాఘవరెడ్డి,రాజు, రవికుమార్, రాజేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్యామ్, నందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పిడిఎస్‌యు 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్వవ సభను విజయ వంతం చేయాలని శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌విఎస్ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్ గార్డెన్‌లో ఈనెల 27న నిర్వహించే పిడిఎస్‌యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌విఎస్ జూనియర్ కళాశాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించి 50 ఏళ్ల స్వర్ణోత్సవ వాల్‌పోస్టర్ విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్, వెంకటేష్, నాయకులు మహేష్, రమేష్, నరేష్, ఆనంద్, శివరంజని, ఆశమ్మ, ఆనంద, రాకేష్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న డీసీఎం

### ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు



మృతి చెందిన రాకేష్

**పెబ్బేరు సెప్టెంబర్21 ప్రభాతవార్త:** పెబ్బేరు నుంచి రంగాపూర్ మధ్యలో సందర్శిని దాబా ముందు టమాట లోడ్ తో వెళ్తున్న డీసీఎం డ్రైవర్ అతివేగంతో రెండు బైకులు (13 ఈఎస్ 5389)గా బోరెల్లి గ్రామానికి చెందిన రాకేష్ అక్కడికక్కడే మృతి చెందాడు ఇద్దరికీ గాయలయ్యాయి.పోలీసుల సమాచారం ప్రకారం డీసీఎం డ్రైవర్ అతివేగం కారణంగా రెండు బైక్‌లను తాకిచ్చి ఒకరు మృతి చెందారని ఇద్దరికీ తీవ్ర గాయా లు అయ్యాయని వారిని వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌కు పంపించామని పెబ్బేరు ఎస్సై సిహెచ్ హరిప్రసాద్‌రెడ్డి తెలియజేశారు.



టమాట లోడుతో ఉన్న డీసీఎం

## 100 సంవత్సరాలకు పైబడిన వేపచెట్లు,మర్రిచెట్లను తొలగించాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** టౌన్‌లో మున్సిపల్ పరిధిలో ఉన్న 100 సంవత్సరాలకు పైబడిన వేపచెట్లు, మర్రిచెట్లను తొలగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ అన్నారు. నారాయణపేట టౌన్‌లో 100 సంవత్సరాలకు పైబడి ఉన్న వేప, మర్రి చెట్లు వాటికి అవే తిరిగి పడిపోతున్న పరిస్థితి. గత 20 రోజుల కింద కలెక్టర్ బంగ్లాకు అపోజిట్ ఉన్న మర్రిచెట్టు విరిగి రోడ్డుపై పడిన పరిస్థితి. వారం రోజుల కిందట ఇరానీ హోటల్ పక్కన ఉన్నపెద్ద వేపచెట్టు కూడా విరిగి పడిపోవడం, చెట్టు కింద ఆపి ఉన్నట్లు టు వీలర్‌పై పడడంతో ధ్వంసం కావడం జరిగింది. ఈ సంఘటన స్థలంలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో రోడ్డుపై అటు ఇటు ప్రయాణిస్తున్నావా ప్రజలు ఆ రోడ్డుపై పోవాలంటే ఎప్పుడు ఏ చెట్టు పడిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మున్సిపల్ పార్కు నుంచి, జిల్లా కలెక్టర్ బంగ్లా వరకు రోడ్డుకు ఇరువైపులో ఉన్న దాదాపు 100 సంవత్సరాలకు పైగా ఉన్న వేపచెట్లు, మర్రి చెట్లను ఫారెస్టు అధికారులు గానీ, మున్సిపాలిటీ కమిషనర్‌గాని చొరవ తీసుకుని ఇరువైపులో ఉన్న చెట్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## సేవాలాల్, మరియమ్మ గుడి నిర్మాణం కోసం విరాళం



గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**బాలానగర్,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** బాలనగర్ మండల పరిధిలోని వాయలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని దాసు నాయక్ తండాలో సేవాలాల్ మరియమ్మ గుడి నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాలుగడ్డ తండాకు చెందిన కేతావత్ రవినాయక్ రూ.10 వేలు విరాళం శనివారం ఆలయ నిర్వాహకులుగోపాల్‌నాయక్‌కు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగారవినాయక్‌కు సేవాలాల్ మరియమ్మ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గోపాల్ నాయక్ ఆశీర్వదించారు.

## చిన్నపిల్లల్లోనే దేవుని చూస్తా



మాట్లాడుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దీనికోసం ఎన్ని కోట్ల రూపాయలు అవసరమైన తాను మంజూరు చేయించుకు వస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాజునాయక్, ఎంఈఓ మంజులాదేవి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, రాజారెడ్డి, సాయిలు, మాజీ ఎంపిటిసి గౌస్, నరసింహ, రవినాయక్, శ్రీధర్, ప్రదీప్‌రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ధ్యేయం

### మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** మహిళా సంఘాల్లో ఆర్థిక అసమానతల నిర్మూలననే ముఖ్య ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్ఐడిబిఐ వారితో కలిసి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ లోన్లకై సిఒఎస్ ఆర్పిలకి అవగాహన సదస్సు, బిజినెస్ ఇంటర్ప్రెనర్‌గా మహిళలను తయారు చేద్దామని పిలుపునిచ్చారు. మెప్మా ద్వారా మహిళలకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని విజయవంతంగా పూర్తి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, అధికారులు సిబ్బంది, ఎస్ఐడిబిఐ బృందం పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం

**వెల్దండ, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** ఇటీవల వెల్దండ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్‌కుమార్‌ను సేవాలాల్ సేన నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు వద్యవత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైతు సమస్యలపై వెంటనే స్పందించి సకాలంలో రైతుల సమస్యలు పరిష్కరించి రైతులకు, మండల వాసులకు అందుబాటులో ఉండి వారికి కార్యాలయ సేవలు అందించాలని తహసీల్దార్‌ను కోరారు. తహసీల్దార్‌ను సన్మానించిన వారిలో దేశీనాయక్, వెంకట్‌నాయక్, జయరాం, నాయక్‌శ్రీను, గోవర్ధన్‌నాయక్, తదితరులు ఉన్నారు.